# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం । 01 జూలై । 2025


## అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

### శాసనసభ్యులు కాలే యాదయ్య



**చేవెళ్ల జూన్ 30(నినాదం న్యూస్) :** పోచమ్మ తల్లి చల్లని ఆశీస్సులు ప్రజల అందరి పైన ఉండాలని శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని చంద్రారెడ్డి నగర్ కాలనీలో పోచమ్మ ఆలయ మొదటి వార్షికోత్సవ కార్యక్రమాన్ని పిఎస్ఏ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, స్థానిక కాలనీవాసులతో కలిసి వార్షికోత్సవ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం వారు ప్రతిక్ష పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ పోచమ్మ తల్లి చల్లని ఆశీస్సులు నియోజకవర్గ ప్రజల పైన ఉండాలని, ప్రతి ఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పంగా హరిబాబు ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం



**కీసర, జూన్ 30, (నినాదం న్యూస్) :** కీసర మండలం నాగారం మున్సిపల్ పరిధి పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ఎస్సీ వాళ్ల పైన జరుగుతున్నటు వంటి అఘాయిత్యాల, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించినటువంటి హక్కుల గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పంగా హరిబాబు, కీసర ఆర్ ఐ విశ్వనాథ్, కీసర ఎస్ఐ. హరి ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ రాజు, జూనియర్ అసిస్టెంట్ సాయిరాజ్, మాజీ ఎంపిటీసీ పంగ ముత్యాలు, అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు లింగం, మల్లేష్, వామన్ రావు, అశోక్, సోమయ్య, రవీందర్, రమేష్, శంకరయ్య, బస్తీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## 'చిలువేరి'ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**మల్లాపూర్, జూన్ 30 (నినాదం న్యూస్):** మల్లాపూర్ మండలం వేంపల్లి వెంకట్రావు పేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిలువేరి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యం గురికాగా ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని, భరోసానిచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్. వెంకట్రావు పేట గ్రామానికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ మాజీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనారోగ్యంతో దుబాయ్ నుండి రావడంతో ఇంటికి వెళ్లి పరామర్శించారు. వీరి వెంట సీనియర్ న్యాయవాది అడ్వకేట్ సురభి అశోక్, బీసీ సెల్ జిల్లా నాయకులు బోయిని హన్మాండ్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కటకం చంద్రశేఖర్ ఉన్నారు.

## ముల్కనూర్ సొసైటీ అధ్యక్షుడిగా ప్రవీణ్ రెడ్డి

### నూతన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించిన ఎన్నికల అధికారి



**భీమదేవరపల్లి జూన్ 30 (నినాదం న్యూస్) :** హనుమకొండ జిల్లా భీమదేవర పల్లి మండలం ముల్కనూరు లోసోమవారం ములుకనూరు సహకార గ్రామీణ పరపతి మరియు మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్ ప్రధాన కార్యాలయంలో ఎన్నికల అధికారి కె.కోదండరాములు కార్యవర్గ సమావేశము ఏర్పాటు చేసి కొత్తగా ఎన్నికైన ఐదుగురు కార్యవర్గ సభ్యులు అల్లిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, బొల్లంపెల్లి కుమారస్వామి, గనవేన శ్రీనివాస్, గుర్రాల భాస్కర్ రెడ్డి, కాసిరెడ్డి వసంత లతో ప్రమాణ స్వీకారం చేపించి, తదుదరి ఆఫీసు బేరర్లకు అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవు లకు ఎన్నికలు నిర్వహించారు అల్లిరెడ్డి ప్రవీణ్‌రెడ్డిని అధ్యక్షులుగా, గజ్జి వీరయ్య ని కొత్తపల్లి ఉపాధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించినారు. ఈ కార్యక్రమములో సంఘ కార్యవర్గ సభ్యులు కంది రవీందర్ రెడ్డి, అంబాల రాములు, బేల కనుకమ్మ, ఈర్ల మూగయ్య, చెవ్వల్ల బుచ్చయ్య, గుగ్లోతు బాషు, బొల్లపెల్లి వీరారెడ్డి, మండ శ్రీనివాస్, కర్రె మహేందర్, సంఘ జనరల్ మేనేజర్ యం.రాంరెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మంజులక్క యువసేన ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

### బహుమతుల ప్రదానం చేసిన కాంగ్రెస్ నాయకులు



**భీమదేవరపల్లి జూన్ 30 (నినాదం న్యూస్) :** హనుమ కొండ జిల్లా భీమాదేవర పల్లి మండలం ముల్కనూర్ లోమంజులక్క యువసేన ఆధ్వర్యంలో వేముల శివ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్. వేముల శివ జయంతిని పురస్కరించుకొని సోమవారం రోజు ముల్కనూర్ హైస్కూల్లో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ జరిగింది. అందులో మొదటి విజేతలుగా నిలిచిన టీమ్ కు 5000 బహుమతి మరియు రెండవ విజేతలుగా నిలిచిన టీంకు 3000 రూపాయలు ప్రధాన ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదరి రవీందర్,హుస్నాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు గజ్జల సురేష్, పోగుల శ్రీకాంత్, నారగోని నరేందర్, గుడి కందుల రాజు, వేముల శివ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఉద్యోగికి పదవి విరమణ సహజం



**అల్వాల్, జూన్ 30 (నినాదం న్యూస్) :** ఉద్యోగికి పదవి విరమణ సహజమని సూపర్డెంట్ స్వామి, నారాయణ లో అన్నారు. పదవి విరమణ చేసిన జవాన్ చిత్తారి ఎలక్ట్రీషియన్ రామ్ రెడ్డి పారిశుద్ధ కార్మికురాలు యాదమ్మ దాదాపు 40 సంవత్సరాలుగా ఎనలేని సేవలు చేసిన ఎట్టకేలకు పదవీ విరమణ పొందారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి హాజరై శాలువలతో సత్కరించారు. పాల్గొన్న వాళ్లు సూపర్డెంట్ స్వామి, నారాయణ, ఏ ఎం హెచ్ ఓ రజిని, ఎస్ ఎస్ ప్రభాకర్, ఎంటమాలజిస్ట్ ఏఈ అనిల్, ఏఈ అరుణ్, కార్మికుల నాయకులు రవిచంద్రన్, శంకర్, వెంకటేష్, మహేందర్, కార్మికులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆత్మీయ భరోసా కోసం ఎదురుచూపులు..

### పైలెట్ ప్రాజెక్టు గ్రామాలకే పరిమితమైన భరోసా..?

### ఆరు నెలలుగా లబ్ధిదారుల ఎదురుచూపులు



**కోదాడ, జూన్ 30 (నినాదం న్యూస్) :** ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం రైతు కూలీలు ఎదురు చూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి పన్నెండు వేల రూపాయల చొప్పున ఇస్తామని ప్రకటించింది. పథకాన్ని ఆరంభించి నెలన్నర రోజులు గడుస్తున్నప్పటికీ ఖాతాల్లో డబ్బులు జమ కాకపోవడంతో రైతు కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తొలుత ఈ ఏడాది జనవరి 26న ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని 73 మండలాల పరిధిలో ఒక్కొక్క రెవిన్యూ గ్రామాన్ని పైలెట్ గ్రామాలుగా ఎంపిక చేసింది. ఇదిలా ఉంటే ఎంపిక చేసిన పైలెట్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డుల మంజూరీతో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు అడుగులు వేసింది. కేవలం పైలెట్ గ్రామాలుగా ఎంపికైన రెవిన్యూ గ్రామాల్లో ఎంపిక చేసిన లబ్దిదారులకు మాత్రమే ఇందిమర్మ ఆత్మీయ భరోసా నిధులను వారి ఖాతాల్లో జమ చేసింది. కాగా ఈ పథకం నిలువ నీడ లేని నిరుపేదలను హక్కున చేర్చుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పనుల్లో ఏడాది కాలంలో కనీసం 25 రోజుల పనిదినాలు చేయాల్సి ఉండటంతో అనేక మంది లబ్దిదారుల్లో ఆశలు చిగురించాయి. సెంటు భూమి లేకపోయినా ఉపాధి హామీ పథకంలో 20 రోజుల పనిదినాలు చేస్తే ఏడాదికి రూ.12వేల చొప్పున ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు అందనున్నాయి. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో లబ్దిదారులను ఎంపిక చేసి ప్రభుత్వానికి నివేధికలను పంపించి ఆరు మాసాలు గడిచిపోతున్నా నేటికీ ఏ ఒక్క లబ్దిదారుడికి భరోసా నిధులు జమకు నోచుకున్న దాఖలాలు లేవు. ప్రస్తుతం మాత్రం పైలెట్ గ్రామాల్లో ఎంపిక చేసిన రెవిన్యూ గ్రామాల్లోని లబ్దిదారులకు మాత్రం భరోసా నిధులు జమ అయ్యాయి. ఇదిలా ఉండగా ఈ ఏడాది జనవరి 25 నాటికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే నాలుగు పథకాల్లో భాగంగా గ్రామ సభల ద్వారా లబ్దిదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. నల్లగొండ జిల్లాలో 15485, సూర్యాపేట జిల్లాలో 22186, యాదాద్రి భువనగిరి జిల్లాలో 11551 దరఖాస్తులను లబ్దిదారుల నుంచి స్వీకరించారు. 2023–24 ఆర్థిక సం.రంలో చేపట్టిన ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజుల పని చేసి ఉండటంతో పాటు సెంటు భూమి లేకుండా ఉండాలన్న నిబంధనలను స్పష్టం చేసింది. నెలలు దాటినా ఇప్పటి వరకు దత్తత గ్రామాలు మినహా మిగతా చోట్ల పట్టించుకోవడంలేదని, ప్రభుత్వం వద్ద నిధులు లేవని, అందుకే పథకం అమలు ఆలస్యం అవుతున్నదని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని వ్యవసాయ కూలీలు కోరుతున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు


### జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూన్ 30 (నినాదం న్యూస్) :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం లోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. రెబ్బెన మండలం పర్స నంబాలకు చెందిన అదే మాధవ్ తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం వై.ఎస్.ఆర్. కాలనీకి చెందిన గౌరోజు శోభ తాను సాగు చేస్తున్న భూమిని ఇతరులు అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నందున తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ లో పట్టణంలోని సందీప్ నగర్ కు చెందిన సోమ శంకర్ తనకు మండలంలోని సామెల శివారులో గల భూమికి నూతన పట్టా పాస్ పుస్తకం జారీ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ పట్టణం బజార్‌వాడకి చెందిన కాంబ్లే నీలాబాయి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్‌నగర్ మండలం ఈజ్గాం గ్రామానికి చెందిన గోలేటి శ్రీనివాస్ తన కుమారుడికి గురుకుల పాఠశాలలో సీటు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కౌటాల మండలం కనికి గ్రామానికి చెందిన బర్ల శంకరక్క తన పేరిట ఉన్న పట్టా భూమికి తెలంగాణ పాసుపుస్తకం జారీ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైనూర్ మండలం కొండిబగూడ గ్రామానికి చెందిన సోన్ కాంబ్లే సునీత తాను బి.ఎస్ సి., బి.ఈడి. చదివినానని, తనకు జిల్లాలో అర్హతకు తగ్గ ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కెరమెరి మండలం గౌరీ గ్రామానికి చెందిన తాగ్రే రవిత తన భర్తకు ఆరోగ్యం బాగు లేనందున ఆర్థికంగా ఎలాంటి ఆధారం లేదని, తనకు ఏదైనా వసతి గృహంలో ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

# హైడ్రా అధికారులను తప్పుదోవ పట్టించిన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను శిక్షించాలి

### పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూర దృష్టితో హైడ్రాను ఏర్పాటు చేసి చెరువులు, నాలలను కబ్జాల నుండి రక్షించడానికి ఏర్పాటు చేశారని, కానీ హైడ్రా అధికారులను తప్పుదోవ పట్టించిన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను శిక్షించాలని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాదాపూర్ లో గల సున్నం చెరువులో జరుగుతున్న పనులను హైడ్రా అధికారులతో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ సున్నం చెరువు ఎఫ్టిఎల్, బఫర్ జోన్ సరిహద్దులను నిర్ణయించి పనులు ప్రాంభించాలని హైడ్రా అధికారులను కోరుతున్నాను అని, గతంలో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల తప్పిదాల వలన చెరువు సరిహద్దులను మార్చడం జరిగిందని, చెరువును పూర్తి స్థాయిలో సరిహద్దులు నిర్ణయించిన తర్వాతే పనులు చేపట్టాలన్నారు. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతో సున్నం చెరువు కబ్జాకు గురి అవుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో పార్లమెంట్ సభ్యునిగా, ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో చెరువును సందర్శించి, చెరువు కబ్జాల నుండి కాపాడాలని కఠిన చర్యలు తీసుకోవాలని కోరగా నేటి వరకు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని అన్నారు. చెరువులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని, కబ్జాలకు పాల్పడుతున్న ఎంతటి వారైన ఉపేక్షించే ప్రసక్తే లేదని తెలియజేశారు.

**సున్నం చెరువు జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చి వేయాలి**

సున్నం చెరువు ఎఫ్టీఎల్ పరిదిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చి వేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ సీఈ, సైబరాబాద్ సీపీ లకు లెటర్ రాశానని గాంధీ అన్నారు. చెరువు ఒక వైపు పూడ్చి వేసిన వారిని వదిలేసి సి ఎస్ సొసైటీలో పేద, మధ్య తరగతి ప్రజల ప్లాట్ లను మాత్రం ఎటువంటి నోటీసులు ఇవ్వవకుండా కూల్చివేయడం బాధాకరమని అన్నారు. ఒక వైపు చెరువు కబ్జాకు గురి అవుతే మరొక వైపు కూల్చడంలో అంత్యార్యం ఏమిటో అర్థం కావట్లేదని గాంధీ విస్మయం వ్యక్తం చేశారు. చెరువులను కాపాడాల్సిన వారే బక్షిస్తే ఎట్లా అని, చెరువులు కాల్వలు, నాళాలు పూడ్చుకుంటు పోతే భవిష్యత్తులో నీటి సమస్య తలెత్తుతుందన్నారు. ప్రజలకు తీవ్ర అన్యాయం చేసిన వారిమి అవుతామని అన్నారు. ఇకనైనా అధికారులు మేల్కొని అక్రమ కట్టడాలు కూల్చివేసి పాత ఫెన్సింగ్ ప్రకారం చెరువును యథాస్థితికి తీసుకురావాలని కోరారు. చెరువును పూర్తి స్థాయిలో పునరుద్ధరించి చెరువు చుట్టూ ఫెన్సిగ్ వేసి చెరువు మళ్ళీ కబ్జాకు గురి కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని గాంధీ అధికారులకు తెలియజేశారు.

## అల్వాల్‌లో ఫిట్ లైఫ్ న్యూట్రిషన్ ప్రారంభం

**అల్వాల్, జూన్ 30 (నినాదం న్యూస్) :** అల్వాల్ ఫిట్ లైఫ్ న్యూట్రీషియన్ ను ప్రారంభించిన అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్ని రకము ల దేహానికి కావలసిన న్యూట్రీషియ న్ అందించే పౌడర్లు అందుబా టులో ఉంటాయని క్రీడాకారులు జిమ్ చేసే వారు వినియోగించుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి గౌడ్, సాజిద్, నిర్వాహకులు పాల్గొన్నారు.



# బెడ్ రోల్స్ అటెండర్స్ జీవితాలు దుర్లభం


భారతీయ రైల్వేలు ఏసీ తరగతుల్లోని ప్రయాణీకులందరికీ పరిశుభ్రమైన, బాగా ఇస్త్రీ చేసిన మంచి నాణ్యత గల దిండ్లు, దుప్పట్లు అందించి తద్వార ప్రయాణికులకు సుఖవంతమైన సంతృప్తికరమైన ప్రయాణం కొరకు .రైల్వే బెడ్‌రోల్ అటెండెంట్ నియమించింది వీరు ఎయిర్ కండిషన్డ్ రైలు కోచ్‌లలో బెడ్‌రోల్‌లను పంపిణీ చేయడం, నిర్వహించడం ఉంటుంది. ప్రయాణీకులకు లినెన్లు, దిండ్లు దుప్పట్లు అందించడం, కోచ్ శుభ్రతను నిర్ధారించడం వంటి పనులు నిర్వహిస్తారు.. వీరికి ప్రతి నెల కేవలం 15,000 రూపాయల జీతం కాంట్రాక్టర్ ద్వారా చెల్లించబడుతుంది. సాధారణంగా ఏ.సి కోచ్ లో ధనికులు, విద్యాధికులు ప్రయాణం చేస్తూ ఉంటారు. ప్రయాణికులు వారి గమ్య స్థానం చేరేముందు కొంతమంది బెడ్ రోల్స్ దొంగలిస్తున్నారు. రైళ్లలో దుప్పట్లు టవల్స్ దొంగతనాలు అటెండర్లకు పెద్ద సమస్యగా మారింది. ఈ సమస్యను అరికట్టడం అధికారులకు కష్టంగా మారుతోంది.ఈ దొంగతనాల కారణంగా, ప్రతి నెల బెడ్ రోల్ అటెండర్ జీతం నుండి రికవరీ చేయడం జరుగుతుంది.వీరు ఎక్కువ సేపు సుదూర రైళ్లలో నిరంతర షిఫ్టులలో, తక్కువ విశ్రాంతితో పని చేయడం వలన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు.ఒక్కొక్క సారి వీరు కుటుంబ సభ్యులకు దూరంగా నిరంతరం 80 గంటలు పని చేయవలసి వస్తుంది.ఒక రైలు లో కేవలం నలుగురు లేదా ఆరుగురు వందల మంది ప్రయాణికులకు సేవలు అందించడం కష్టంగా ఉంది. వీరు ప్రయాణికుల బెడ్ రోల్స్ ఎత్తడం, పంపిణీ చేయడం, కోచులను శుభ్రపరచడం కష్టంతో కూడుకున్న పని.కొంత మంది ప్రయాణికులు ఇన్ఫెక్షన్లు, అలెర్జీలతో బాధ పడుతూ ప్రయాణం చేస్తున్నారు, అట్టి ప్రయాణికులు వాడిన దుప్పట్లు ,దిండ్లు మార్చే సమయంలో బెడ్ రోల్ అటెండర్స్ కూడా చర్మ వ్యాధులు సోకే ప్రమాదముంది.కొన్ని రైళ్లలో ప్యాంట్రీ (కిచెన్)లేక పోవడం తో స్వంత ఖర్చులతో భోజనం చేయాలి. అతి తక్కువ జీతం పొందే వీరు రైల్వే స్టేషన్లో దొరికే ఆహార ఖర్చులు భరించగలరా? వీరు రైలు ప్రయాణం కొనసాగించేంత వరకు నిద్ర మానుకొని మేలుకొని ఉండాలి. కొన్ని సార్లు టాయిలెట్స్ దగ్గరే విశ్రాంతి పొందే దుర్భర స్థితి లో జీవిస్తున్నారు. ఒక వేళ రైలు ప్రయాణంలో ప్రయాణికుల విలువైన వస్తువులు కనబడకపోతే బెడ్ రోల్ అటెండర్స్ దూషణ పాలు అవుతున్నారు.స్వచ్ఛ భారత్, స్వచ్ఛ రైలు నినాదం అమలు పరుస్తున్న బెడ్ రోల్ అటెండర్స్ కు తగిన ఆర్థిక, ఆరోగ్య భద్రత కల్పించేందుకు అధికారులు పూనుకోవాలి.

**– ఆళవందార్ వేణు మాధవ్, 8686051752,హైదరాబాద్**

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని

### తెలంగాణ ఉద్యోమకారుడు దేశంమొళ్ళ ఆంజనేయులు

### టియుఎఫ్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు శాంతియుత దీక్షలు



**చేవెళ్ల జూన్ 30 (నినాదం న్యూస్) :** తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలనీ తెలంగా ణ ఉద్యమ కారుడు, దేశామొళ్ళ ఆంజనేయులు డిమాండ్ చేశారు. సోమ వారం చేవెళ్ల నియోజకవర్గం శంకపల్లి, మున్సిపల్ పట్టణ కేంద్రంలో మొ యినాబాద్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోదేశామొల్ల ఆంజనేయులు అధ్యక్షత న శాంతియుత దీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు 250 గజా ల స్థలం ఇస్తామని హామీ ఇవ్వడంతో పాటు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టారని చెప్పారు.అధికారం లోనికి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా ఉద్యమ కారుకులకు ఇచ్చిన హామీని అమలు చేయక పోవడం ఉద్యమకారులను అవమానపర్చడ మేనని పేర్కొన్నారు. స్థలం వస్తుందనే ఆశతో తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి అధికారంలోకి తీసుకువచ్చామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఇండ్ల స్థలాలు ఇవ్వకపోతే ఉద్యమకారుల సత్తా ఏమిటో ప్రభుత్వానికి చూపిస్తామని, మరో ఉద్యమానికి తెరలేపుతా మని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం, మొయినాబాద్ మండల, మైపాల్, రమేష్, ముకుంద రెడ్డి, రాజేందర్, శంకర్పల్లి మండల అధ్యక్షుడు అశోక్, పద్మ, ప్రతాపరెడ్డి, పండిత్ గౌడ్, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం



**కీసర, జూన్ 30, (నినాదం న్యూస్) :** కీసర మండలం, నాగారం మున్సి పాలిటీ పరిధి రాంపల్లి డబల్ బెడ్‌రూమ్ ఇండ్ల షాపింగ్ కాంప్లెక్స్ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పల్లపు యాదగిరి, నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది. పల్లపు యాదగిరితో పాటు కమిటీ సభ్యులు సురేమాన్, యాదిరెడ్డి, జయ, మధు, వెంకటేశ్వర్లు, లక్ష్మి, సలేమాన్ వెంకటేష్, వెంకటమ్మ, రమేష్, మహేష్, రాజు, మోహన్, సోనీ, రజిత కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై మేడ్చల్ నియోజవర్గంకి చెందిన చాలామంది స్వతహాగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మద్దిరెడ్డి వెంకట్ రెడ్డి, నాగారం మున్సిపల్ 16వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు వేణుగోపాల్ రావు, మాదిరెడ్డి రాజి రెడ్డి, డబల్ బెడ్ రూమ్ సొసైటీ సభ్యులు రాజ్ కుమార్, వెంకట్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకట్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకై విద్యార్థులు, యువత కృషి చేయాలి

### కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్, జిల్లా ఎస్పీ

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూన్ 30(నినాదం న్యూస్) :** మాదకద్రవ్యాల నిర్మూలనకు విద్యార్థులు యువత కృషి చేయాలని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణ నిర్మూలనకై సోమవారం కాగజ్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. మాదకద్రవ్య రహిత సమాజమే మన లక్ష్యమన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలనకై ప్రజలు, యువత, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఎస్పీ అన్నారు. మాదకద్రవ్యాల వలన కలిగే చెడు పరిణామాలను గుర్తించాలని, గంజాయి, డ్రగ్స్ బారినపడి యువత జీవితాలు కోల్పోతున్నారన్నారు. యువత మంచి లక్ష్యాలను పెట్టుకొని వాటిని సాకారం చేసే దిశగా అడుగులు వేయలే కానీ డ్రగ్స్ కు బానిసలుగా మారకూడదన్నారు. యువత అభ్యున్నతికి అవరోధంగా నిలుస్తున్నా గంజాయి, డ్రగ్ వంటి మాదకద్రవ్యాలను సమాజం నుండి సమూలంగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో సీఐలు, ఎస్సైలు మాదకద్రవ్యాల నివారణపై పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని ఎస్పీ తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి వంటి మాదకద్రవ్యాలను విక్రయించినా, అక్రమ రవాణా చేసినా, వినియోగించినట్లు గుర్తించినట్లైతే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 1908 లేదా 8712670551 నంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా.రవిచంద్ర, కాగజనగర్ టౌన్ సీఐ ప్రేమ్ కుమార్, ఎస్.ఐ లు సుధాకర్, సురేష్, జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, కళాశాల యాజమాన్యం, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

